నాడు శిథిలం.. నేడు సుందరం



నేతాజీ వంతెనపై కమ్ముకున్న చీకట్లు



రంగులు-విద్యుత్ స్తంభాలతో సుందరంగా కనిపిస్తున్న నేతాజీ వంతెన

- నేతాజీ వంతెనకు నూతన **హంగులు**
- బీటీ రోడ్లు, రంగులు, విద్యుత్ **స్తంభాలు**, పూలకుండీల ఏర్పాటు
- జగనన్న ప్రభుత్వంలోనే సాధ్యమయిందని ప్రజల **హర్షం**



అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం జగన్ అన్ని ప్రాంతాలను ఒకేలా తీర్చిదిద్దుతున్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇందుకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒకనాడు భయం గొలిపే కంచరపాలెం నేతాజీ వంతెన మార్గాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. బీటీ రోడ్లు, రంగులు, విద్యుత్ స్తంభాలు, పూలకుండీలు ఏర్పాటు చేసి పచ్చదనం పెంపొందించారు. దీంతో ఒకనాడు అధ్వానంగా ఉన్న వంతెన నేడు అందంగా రూపుదిద్దుకోవడం చూసిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కంచరపాలెం : కంచరపాలెం నేతాజీ వంతెన మార్గం సుందరంగా రూపుదిద్దుకోవడంతో పాదచారులు, వాహన చోదకులు సుఖవంతంగా ప్రయాణం చేస్తున్నారు. కంచరపాలెం కూడలి నుంచి జ్ఞానాపురం రైల్వే స్టేషన్ వరకు గల రహదారులకు జీవీఎంసీ నిధులు రూ 1.55 కోట్లు మంజూరు చేసింది. రహదారి వంతెనకు మరమ్మతులు చేపట్టడమే కాకుండా వంతెన మార్గంలో బీటీ రోడ్లు, రంగులు, విద్యుత్ స్తంభాలు, పూలకుండీలు ఏర్పాటు చేయడంతో పరిసరాలు గ్రీనరీగా మారాయి. పాదచారులు నడిచేందుకు ఫుట్‌పాత్‌లపై టైల్స్ ఏర్పాటు చేసి జీబ్రా క్రాసింగ్‌తో తీర్చిదిద్దారు.

నాడు అందవికారం..

గత ప్రభుత్వంలో ఈ వంతెను పట్టించుకునే నాథులు కరవయ్యారు. కంచరపాలెం ప్రధాన కూడలి నుంచి జ్ఞానాపురం రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గాల్లో చిమ్మచీకట్లు కమ్ముకుని ఉండేవి. నేతాజీ వంతెనపై విద్యుత్ స్తంభాలు తుప్పుపట్టి నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు ఫుట్‌పాత్‌లపై పడి పాదచారుల ప్రయాణానికి అడ్డంగా ఉండేవి. సంవత్సరాల పాటు విద్యుత్ లైట్లు వెలగక అటు వాహన చోదకులు ఇటు పాదచారులు ఇబ్బందులు పడేవారు. సాయంత్రం అయ్యేసరికి వంతెన మార్గంలో చీకట్లు కమ్ముకోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు వంతెన మార్గం నిలయంగా మారేది. ఉదయం, సాయంత్రం వేళల్లో మహిళా వాకర్లు ఇబ్బందులు పడేవారు.

వంతెన మరమ్మతులకు ఖర్చు చేసిన నిధులు.. జరిగిన పనుల వివరాలు ఇలా..

పనులు	నిధులు
సీసీ రోడ్లు	రూ.11.50 లక్షలు
బీటీ రోడ్లు	రూ.45.82 లక్షలు
వంతెన జాయింట్‌కి గ్రౌటింగ్	రూ.12.32 లక్షలు
ఫుట్‌పాత్‌పై సిమెంట్ పలకలు	రూ.8.21 లక్షలు
ఫుట్‌పాత్‌లకు టైల్స్	రూ.23.45 లక్షలు
విద్యుత్ స్తంభాలు, లైట్లు	రూ.12.67 లక్షలు
ఫుట్‌పాత్‌లకు రంగులు	రూ.18.5 లక్షలు
వంతెన రక్షణ గోడలకు రంగులు	రూ.22.98 లక్షలు



ప్రమాదభరితంగా విరిగిన ఫుట్‌పాత్

నేడు సుందరీకరణ..

వైఎస్సార్‌సీపీ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, నెడ్‌క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్ వంతెన అభివృద్ధికి నిధులు మంజూరు చేయించారు. జోన్-5 ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో వంతెనపై ఫుట్‌పాత్, సిమెంటు దిమ్మలు ఏర్పాటు చేస్తున్నారు. సిమెంటు పలకలు ఏర్పాటు చేసి టైల్స్ వేశారు. తుప్పుపట్టిన విద్యుత్ స్తంభాలు తొలగించి కొత్తవి వేశారు. వాటికి లైట్లు ఏర్పాటు చేయడంతో వంతెన వెలుగులు విరజిమ్ముతోంది. తాటిచెట్లపాలెం, మర్రిపాలెం నుంచి కంచరపాలెం మీదుగా ఎఫ్‌సీఐ, జ్ఞానాపురం రైల్వే స్టేషన్, కాన్వెంటు కూడలి వైపు ప్రయాణం చేసే ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఫుట్‌పాత్‌లపై టైల్స్ వేస్తున్న దృశ్యం

సమస్యలకు పరిష్కారం చూపారు..



నేను 15 ఏళ్ల నుంచి గొల్లకంచరపాలెంలో నివసిస్తున్నాను. గతంలో వంతెనపై సమస్యలతో వాకింగ్ చేయాలంటేనే భయంగా ఉండేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధితో వంతెనకు మోక్షం లభించింది. వాహన చోదకులు, పాదచారులు సౌకర్యవంతంగా ప్రయాణం చేస్తున్నారు. నాడు జరగని వంతెన అభివృద్ధి నేడు జగనన్న పాలనలో జరగడం ఎంతో ఆనందంగా ఉంది.

– ఎం. రాజ్యం, వాకర్, గొల్ల కంచరపాలెం

వంతెన కళకళలాడుతోంది..



వంతెన రహదారులు, ఫుట్‌పాత్‌లు, విద్యుత్ దీపాలు, రంగులతో కళకళలాడుతోంది. గతంలో ఈ దారిలో వాహనాలపై వెళ్లాలంటే ఒళ్లు హూనమయ్యేది. రోడ్లకు మరమ్మతులు చేపట్టడంతో వాహన చోదకులు హాయిగా ప్రయాణిస్తున్నారు. గోతులమయంగా ఉండే వంతెన రహదారిపై గత ప్రభుత్వంలో ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదు. నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఫిర్యాదు చేస్తే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించారు.

– బి.శ్రీనివాసరావు, రెడ్డికంచరపాలెం

మరింత అందంగా తీర్చిదిద్దుతాం..



వంతెనపై నెలకొన్న సమస్యలపై స్పందనలో వినతులు అందాయి. ఇంజినీరింగ్, విద్యుత్ అధికారులు సత్వరం సమస్యలు పరిష్కరించేలా ఆదేశించాం. ప్రజా ప్రతినిధుల కృషితో నిధులు త్వరగా మంజూరై గత ఏడాది అక్టోబర్‌లో యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాం. విద్యుత్ స్తంభాలు, ఫుట్‌పాత్‌లపై సిమెంటు పలకలు వేసే పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. వంతెనకు కొత్త హంగులద్ది పనులు పూర్తి చేస్తాం.

– ఆర్‌జీవీ కృష్ణ, జోనల్ కమిషనర్, జోన్-5, జ్ఞానాపురం

లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి రూ.60 లక్షలు మంజూరు



దేవదాయ శాఖ మంత్రి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలుపుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

మహారాణిపేట : ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అభ్యర్థన మేరకు ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతీ సెల్లుమ్ గ్రామంలో గల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మంగళవారం నిధులు మంజూరు చేశారు. మంత్రి విశాఖపట్నం వచ్చిన నేపథ్యంలో ఆయనను రాడిసన్ బ్లూ హోటల్లో సుభద్ర మర్యాదపూర్వకంగా కలిసి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో ఆయన వెంటనే స్పందించి రూ. 60 లక్షల నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి సుభద్ర ధన్యవాదాలు తెలిపారు. అవకాశం ఉంటే తమ గిరిజన ప్రాంతంలో పర్యటించాలని మంత్రిని చైర్‌పర్సన్ కోరారు.

22న సెయింట్ జోసెఫ్‌లో జాతీయ సదస్సు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ షైజీ, నిర్వాహకులు

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల బోటనీ విభాగం, ఐక్యూఏసీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ తెలిపారు. ఈ మేరకు కళాశాల సెమినార్ హాల్లో మంగళవారం ఆమె బ్రోచర్ ఆవిష్కరించారు. బయొలాజికల్ సైన్సెస్‌లో ఆవిష్కరణలు-అభివృద్ధి సాంకేతికతలు అనే అంశంపై సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఔత్సాహికులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.మాణిక్యకుమారి కోరారు. కార్యక్రమంలో డాక్టర్ పి.కె. జయలక్ష్మి, డాక్టర్ పద్మసుందరి, సిస్టర్ హేమ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ హారిణి, డాక్టర్ వీరబ్రహ్మం, డాక్టర్ మేరీ అనుపమ, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సుధ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అధినేతకు ఆత్మీయ స్వాగతం



ఆడుదాం ఆంధ్రా ముగింపు వేడుకలకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఎయిర్‌పోర్ట్‌లో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు

రేపు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్

విశాఖ విద్య : జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఈ నెల 15న నిర్వహించనున్నట్లు జిల్లా సైన్స్ అధికారి కె. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గాజువాక కణితి రోడ్‌లోని ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్ వేదికగా నిర్వహిస్తున్న ప్రదర్శనకు జిల్లాలో 65 ప్రాజెక్టులు ఎంపికైనట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన ప్రాజెక్టులతో విద్యార్థులు, సైన్సు ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయిలో ఉత్తమంగా నిలిచిన ఏడు ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

జేఈఈ మెయిన్స్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో శ్రీచైతన్య ఐఐటీ అకాడమీ నిర్వాహకులు

విశాఖ విద్య: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యా సంస్థల విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో పర్సంటైల్ పరంగా శ్రీ చైతన్య ఐఐటీ అకాడమీ ఉత్తరాంధ్ర విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించినట్లు ఎగ్జిక్యూటివ్ ఏజీఎం కేవీ రమణ వెల్లడించారు. డి.శ్రీనిధి (99.990), కె. సాయి రాకేష్ (99.977), సీహెచ్ తేజస్విని మనోజ్ఞ (99.974), ఎ. రామలింగం నాయుడు (99.967), ఎ.సాత్విక్ (99.959), ఇ. సృజన (99.952), బి. తన్మయ్ (99.950) అత్యుత్తమ పర్సంటైల్‌తో సత్తా చాటుకున్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థులను మంగళవారం విద్యా సంస్థల ప్రధాన బ్రాంచిలో అభినందించారు. ఇదే రీతిన రానున్న పరీక్షల్లోనూ మంచి మార్కులతో జాతీయ స్థాయి ర్యాంకులను కైవసం చేసుకోవాలని సూచించారు. ఐఐటీ, జేఈఈ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు సాధించేలా తమ విద్యా సంస్థల విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నామన్నారు. విద్యార్థులకు తోడ్పాటు అందించిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీన్స్ ఎస్. రఘుకుమార్, కె.బంగారుబాబు, జె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'నిబంధనలకు విరుద్ధంగా క్లబ్ నిర్వహణ'



మాట్లాడుతున్న క్లబ్ మాజీ సభ్యుడు శివాజీ

సీతమ్మధార : మహారాణిపేటలో గల ఐబీపీ సెంచరీ క్లబ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని క్లబ్ మాజీ సభ్యుడు కె.శివాజీ అన్నారు. మంగళవారం డైమండ్‌పార్కు దరి ఒక హోటల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా డిఫెన్స్ మద్యం విక్రయిస్తున్నారని, గ్రౌండ్‌లో పార్కింగ్ వద్దంటే సస్పెండ్ చేశారని అన్నారు. క్లబ్ సభ్యుడు ఒకరు సీతమ్మధారలో అక్రమంగా డిఫెన్స్ మద్యం నిల్వ చేసి పోలీసులకు పట్టుబడ్డారని తెలిపారు. ఉద్యోగులకు కార్మిక శాఖ నిబంధనల ప్రకారం వేతనాలు ఇవ్వడం లేదన్నారు. బార్, పేకాట కారణంగా సభ్యులు కుటుంబ సమేతంగా వెళ్లలేని దుస్థితిపై పలుమార్లు స్పందనలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పి.వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు విశేష స్పందన



పరదేశమ్మ గుడి ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

సీతమ్మధార : దొండపర్తి పరదేశమ్మ గుడి వద్ద మంగళవారం 27,41,42 వార్డులకు సంబంధించి నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు లేని నియోజకవర్గంగా దక్షిణాన్ని తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. వాలంటరీ వ్యవస్థ లబ్ధిదారుల ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందిస్తుందన్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చే వినతులకు సంబంధించి సంబంధిత అధికారులతో మాట్లాడి పేదలకు పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పత్రుల్లో ఉచితంగా చికిత్స పొందినప్పటికీ మందుల ఖర్చులు కూడా లేని స్థితిలో ఉన్న రోగుల ఇళ్లకు వెళ్లి రూ.5 వేలు చొప్పున అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాల సాధనకు నిరంతరం ప్రజాసేవలో ఉంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు అధ్యక్షుడు సీలాపు సర్వేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

వెల్లువెత్తిన అభినందనలు



చలసానికి అభినందనలు తెలుపుతున్న ప్రముఖులు

డాబాగార్డెన్స్ : అర్బన్ బ్యాంకులు, క్రెడిట్ సొసైటీల జాతీయ సమాఖ్య (నాఫ్‌కాబ్) డైరెక్టర్‌గా ఎన్నికైనది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావుకు అభినందనలు వెల్లువెత్తాయి. న్యూఢిల్లీలోని నేషనల్ కో ఆపరేటివ్ యూనియన్ ఆడిటోరియంలో జరిగిన ఎన్నికల్లో 222 ఓట్లకుగాను 211 ఓట్లతో గెలుపొందిన విషయం తెలిసిందే. రాఘవేంద్రరావు ఐదేళ్లు డైరెక్టర్‌గా కొనసాగనున్నారు. ఆయన ఎన్నిక పట్ల విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు మార్గదర్శకుడు మానం ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ ఎంపీ చిట్టూరి రవీంద్ర, బ్యాంక్ డైరెక్టర్, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, తెలుగు రాష్ట్రాల్లోని అర్బన్ బ్యాంకుల చైర్మన్లు, సీఈవోలు, ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు సీనియర్ వైస్ చైర్మన్ గుడివాడ భాస్కరరావు, ఇతర డైరెక్టర్లు, సీఈవో నరసింహమూర్తి అభినందనలు తెలిపారు.

నీలమాంబ పరసకు ఎమ్మెల్యే వాసుపల్లి ఆర్థిక సాయం



నీలమాంబ పరస మహోత్సవంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

డాబాగార్డెన్స్ : జీవీఎంసీ 36వ వార్డు రంగిరీజువీధిలో కొలువైన నీలమాంబ 42వ పరస మహోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మంగళవారం అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. తొలేళ్లు, పండగ (పరస) కార్యక్రమానికి సంబంధించి రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. గత 42 ఏళ్లుగా నిర్విరామంగా పరస మహోత్సవం నిర్వహిస్తున్న కమిటీ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు

మహారాణిపేట : ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని, ప్రజల్లో భాగస్వాములుగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను ఆదుకోవాలని జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షుడు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్యకార్యాచరణ వేదిక జిల్లా చైర్మన్ కె.ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆర్. రవిశంకర్ కోరారు. మంగళవారం కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఎన్జీవో హోమ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈశ్వరరావు మాట్లాడారు. తమ సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో దశల వారీగా ఆందోళన చేయాలని రాష్ట్ర కమిటీలు నిర్ణయించాయన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవిశంకర్, ఎంవీఆర్ మూర్తి, ఎస్.సత్తిబాబు, అప్పలరాజు, టి.గోపాలకృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా 'జగనన్న సురక్ష శిబిరాలు'



కిట్లు అందజేస్తున్న డాక్టర్ జగదీశ్వరరావు

మహారాణిపేట: రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. మంగళవారం భీమిలి మండలం పొట్నూరు, పద్మనాభం మండలం రేవిడి, ఆనందపురం మండలం గంభీరం గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాలను డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ శిబిరాల్లో మొత్తం 1,515 మంది రోగులు పేర్లు నమోదు చేసుకోగా.. ఉచిత వైద్య సేవలు అందించారు. అవసరమైన మందులు అందజేశారు. పలువురికి నేత్ర పరీక్షలు చేశారు. ఆరుగురిని మెరుగైన వైద్యం కోసం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ ఆస్పత్రులకు రిఫరల్ చేశారు. ఈ సందర్భంగా రోగులకు డీఎంహెచ్‌వో కిట్స్ పంపిణీ చేశారు.

'ఇన్‌స్పైర్ మనక్'లో 200 ప్రాజెక్టుల ఎంపిక

విశాఖ విద్య : ఇన్‌స్పైర్ మనక్ పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కేంద్ర ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో 200 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఒక్కో విద్యార్థి రూ.10 వేలు ప్రోత్సాహకం అందుకోనున్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను జిల్లాల వారీగా సిద్ధం చేసి, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నగదు ప్రోత్సాహకం అందించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సామాజిక అంశాలే ప్రధానం

మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతీ ఏటా పాఠశాల స్థాయిలో 'ఇన్‌స్పైర్ మనాక్' పేరిట విద్యార్థుల్లో సృజనాత్మకతపై పోటీలను నిర్వహిస్తోంది. సామాజిక అంశాలు, సమాజాభివృద్ధికి దోహదపడే వినూత్నమైన ఆలోచనలకు రూపం ఇచ్చేలా ఎలాంటి ప్రాజెక్టులను తయారు చేస్తామనే అంశంపై విద్యార్థులు తమ ఐడియాను నమోదు చేయాల్సి ఉంటుంది. ఇలా ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి 2023-24 విద్యా సంవత్సరానికి 2,680 మంది పేర్లు నమోదు చేసుకోగా, ఇందులో 200 మంది ఎంపికయ్యారు. విద్యార్థులు తమకు అందిన రూ.10 వేల నగదు ప్రోత్సాహకాన్ని వినియోగించుకుని, ప్రాజెక్టుకు అవసరమయ్యే సామగ్రిని సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కె.ప్రసాద్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థుల పేర్లతో బ్యాంక్ అకౌంట్ తెరవాలని సూచించారు. దీనిపై ఆయా పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలన్నారు.

రాంనగర్‌లో లేపాక్షి ఎంపోరియం ప్రారంభం



షోరూంను తిలకిస్తున్న ఏపీహెచ్‌డీసీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

డాబాగార్డెన్స్ : రాంనగర్‌లో లేపాక్షి ఎంపోరియం రెండో షోరూం, ఆప్కో మంగళవారం ప్రారంభమైంది. ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అఖిల భారత వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగించల చంద్రమౌళి కొత్త స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్ సహకారంతో విశాఖపట్నంలో లేపాక్షి రెండో షోరూం ప్రారంభించామన్నారు. ఎంపోరియం ఏర్పాటుకు కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున కృషి చేశారన్నారు. విశాఖ వాసులు ప్రోత్సహించాలన్నారు. త్వరలోనే వైఎస్సార్ జిల్లా గండికోటలో నూతన లేపాక్షి ఎంపోరియం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతీ జిల్లా ప్రధాన కేంద్రంలో వైఎస్సార్ చేతివృత్తుల బజార్ల ఏర్పాటుకు సంబంధించిన ఫైల్ ముఖ్యమంత్రికి పంపినట్లు తెలిపారు. లేపాక్షి మేనేజర్ కార్తీక్, ఆప్కో సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలకు ముందస్తు పోలీస్ చర్యలు చేపట్టాలి



పార్వతీపురం మన్యం, ఏఎస్ఆర్, అనకాపల్లి జిల్లాల అదనపు ఎస్పీలు, ఏఎస్పీలతో మాట్లాడుతున్న రేంజ్ డీఐజీ విశాల్ గున్నీ

ఆరిలోవ : సాధారణ ఎన్నికలు జరగనున్న సందర్భంగా విశాఖ రేంజ్‌లో ముందస్తు పోలీస్ చర్యలు చేపట్టాలని విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్నీ పోలీస్ అధికారులకు సూచించారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల అదనపు ఎస్పీలు, ఏఎస్పీలు మంగళవారం నగరంలో విశాలాక్షినగర్ కైలాసగిరి ఏఆర్ కార్యాలయంలో డీఐజీని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విశాల్ గున్నీ అధికారులతో మాట్లాడుతూ శాంతి భద్రతలు, కమ్యూనిటీ పోలీసింగ్‌పై చర్చించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు ముందస్తు చర్యల్లో భాగంగా చెక్‌పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు చేయాలని ఆయన అదనపు ఏస్పీలను ఆదేశించారు. సమస్యాత్మకమైన ప్రాంతాలను గుర్తించి వాటిలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కృషి చేయాలన్నారు. అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. డీఐజీని కలసిన వారిలో చింతూరు సబ్ డివిజన్ అదనపు ఎస్పీ రాహుల్ మీనా, అనకాపల్లి అదనపు ఎస్పీ పి.సత్యనారాయణ, శ్రీకాకుళం అదనపు ఎస్పీ ప్రేమ్‌కాజల్, రంపచోడవరం, పాడేరు, పార్వతీపురం మన్యం జిల్లాల ఏఎస్పీలు కె.ధీరజ్, జగదీష్ అడహళ్లి, సునీల్ షరోన్ పాల్గొన్నారు.

నాడు శిథిలం.. నేడు సుందరం



నేతాజీ వంతెనపై కమ్ముకున్న చీకట్లు



రంగులు-విద్యుత్ స్తంభాలతో సుందరంగా కనిపిస్తున్న నేతాజీ వంతెన

- నేతాజీ వంతెనకు నూతన హంగులు
- బీటీ రోడ్లు, రంగులు, విద్యుత్ స్తంభాలు, పూలకుండీల ఏర్పాటు
- జగనన్న ప్రభుత్వంలోనే సాధ్యమయిందని ప్రజల హర్షం



అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం జగన్ అన్ని ప్రాంతాలను ఒకేలా తీర్చిదిద్దుతున్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇందుకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒకనాడు భయం గొలిపే కంచరపాలెం నేతాజీ వంతెన మార్గాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. బీటీ రోడ్లు, రంగులు, విద్యుత్ స్తంభాలు, పూలకుండీలు ఏర్పాటు చేసి పచ్చదనం పెంపొందించారు. దీంతో ఒకనాడు అధ్వానంగా ఉన్న వంతెన నేడు అందంగా రూపుదిద్దుకోవడం చూసిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కంచరపాలెం : కంచరపాలెం నేతాజీ వంతెన మార్గం సుందరంగా రూపుదిద్దుకోవడంతో పాదచారులు, వాహన చోదకులు సుఖవంతంగా ప్రయాణం చేస్తున్నారు. కంచరపాలెం కూడలి నుంచి జ్ఞానాపురం రైల్వే స్టేషన్ వరకు గల రహదారులకు జీవీఎంసీ నిధులు రూ 1.55 కోట్లు మంజూరు చేసింది. రహదారి వంతెనకు మరమ్మతులు చేపట్టడమే కాకుండా వంతెన మార్గంలో బీటీ రోడ్లు, రంగులు, విద్యుత్ స్తంభాలు, పూలకుండీలు ఏర్పాటు చేయడంతో పరిసరాలు గ్రీనరీగా మారాయి. పాదచారులు నడిచేందుకు ఫుట్‌పాత్‌లపై టైల్స్ ఏర్పాటు చేసి జీబ్రా క్రాసింగ్‌తో తీర్చిదిద్దారు.

నాడు అందవికారం..

గత ప్రభుత్వంలో ఈ వంతెను పట్టించుకునే నాథులు కరవయ్యారు. కంచరపాలెం ప్రధాన కూడలి నుంచి జ్ఞానాపురం రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గాల్లో చిమ్మచీకట్లు కమ్ముకుని ఉండేవి. నేతాజీ వంతెనపై విద్యుత్ స్తంభాలు తుప్పుపట్టి నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు ఫుట్‌పాత్‌లపై పడి పాదచారుల ప్రయాణానికి అడ్డంగా ఉండేవి. సంవత్సరాల పాటు విద్యుత్ లైట్లు వెలగక అటు వాహన చోదకులు ఇటు పాదచారులు ఇబ్బందులు పడేవారు. సాయంత్రం అయ్యేసరికి వంతెన మార్గంలో చీకట్లు కమ్ముకోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు వంతెన మార్గం నిలయంగా మారేది. ఉదయం, సాయంత్రం వేళల్లో మహిళా వాకర్లు ఇబ్బందులు పడేవారు.

వంతెన మరమ్మతులకు ఖర్చు చేసిన నిధులు.. జరిగిన పనుల వివరాలు ఇలా..

పనులు	నిధులు
సీసీ రోడ్లు	రూ.11.50 లక్షలు
బీటీ రోడ్లు	రూ.45.82 లక్షలు
వంతెన జాయింట్‌కి గ్రౌటింగ్	రూ.12.32 లక్షలు
ఫుట్‌పాత్‌పై సిమెంట్ పలకలు	రూ.8.21 లక్షలు
ఫుట్‌పాత్‌లకు టైల్స్	రూ.23.45 లక్షలు
విద్యుత్ స్తంభాలు, లైట్లు	రూ.12.67 లక్షలు
ఫుట్‌పాత్‌లకు రంగులు	రూ.18.5 లక్షలు
వంతెన రక్షణ గోడలకు రంగులు	రూ.22.98 లక్షలు


ప్రమాదభరితంగా విరిగిన ఫుట్‌పాత్

నేడు సుందరీకరణ..

వైఎస్సార్‌సీపీ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, నెడ్‌క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్ వంతెన అభివృద్ధికి నిధులు మంజూరు చేయించారు. జోన్-5 ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో వంతెనపై ఫుట్‌పాత్, సిమెంటు దిమ్మలు ఏర్పాటు చేస్తున్నారు. సిమెంటు పలకలు ఏర్పాటు చేసి టైల్స్ వేశారు. తుప్పుపట్టిన విద్యుత్ స్తంభాలు తొలగించి కొత్తవి వేశారు. వాటికి లైట్లు ఏర్పాటు చేయడంతో వంతెన వెలుగులు విరజిమ్ముతోంది. తాటిచెట్లపాలెం, మర్రిపాలెం నుంచి కంచరపాలెం మీదుగా ఎఫ్‌సీఐ, జ్ఞానాపురం రైల్వే స్టేషన్, కాన్వెంటు కూడలి వైపు ప్రయాణం చేసే ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


ఫుట్‌పాత్‌లపై టైల్స్ వేస్తున్న దృశ్యం

సమస్యలకు పరిష్కారం చూపారు..



నేను 15 ఏళ్ల నుంచి గొల్లకంచరపాలెంలో నివసిస్తున్నాను. గతంలో వంతెనపై సమస్యలతో వాకింగ్ చేయాలంటేనే భయంగా ఉండేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధితో వంతెనకు మోక్షం లభించింది. వాహన చోదకులు, పాదచారులు సౌకర్యవంతంగా ప్రయాణం చేస్తున్నారు. నాడు జరగని వంతెన అభివృద్ధి నేడు జగనన్న పాలనలో జరగడం ఎంతో ఆనందంగా ఉంది.

– ఎం. రాజ్యం, వాకర్, గొల్ల కంచరపాలెం

వంతెన కళకళలాడుతోంది..



వంతెన రహదారులు, ఫుట్‌పాత్‌లు, విద్యుత్ దీపాలు, రంగులతో కళకళలాడుతోంది. గతంలో ఈ దారిలో వాహనాలపై వెళ్లాలంటే ఒళ్లు హూనమయ్యేది. రోడ్లకు మరమ్మతులు చేపట్టడంతో వాహన చోదకులు హాయిగా ప్రయాణిస్తున్నారు. గోతులమయంగా ఉండే వంతెన రహదారిపై గత ప్రభుత్వంలో ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదు. నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఫిర్యాదు చేస్తే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించారు.

– బి.శ్రీనివాసరావు, రెడ్డికంచరపాలెం

మరింత అందంగా తీర్చిదిద్దుతాం..



వంతెనపై నెలకొన్న సమస్యలపై స్పందనలో వినతులు అందాయి. ఇంజినీరింగ్, విద్యుత్ అధికారులు సత్వరం సమస్యలు పరిష్కరించేలా ఆదేశించాం. ప్రజా ప్రతినిధుల కృషితో నిధులు త్వరగా మంజూరై గత ఏడాది అక్టోబర్‌లో యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాం. విద్యుత్ స్తంభాలు, ఫుట్‌పాత్‌లపై సిమెంటు పలకలు వేసే పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. వంతెనకు కొత్త హంగులద్ది పనులు పూర్తి చేస్తాం.

– ఆర్‌జీవీ కృష్ణ, జోనల్ కమిషనర్, జోన్-5, జ్ఞానాపురం

లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి రూ.60 లక్షలు మంజూరు


దేవదాయ శాఖ మంత్రి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలుపుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

మహారాణిపేట : ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అభ్యర్థన మేరకు ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతీ సెల్లుమ్ గ్రామంలో గల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మంగళవారం నిధులు మంజూరు చేశారు. మంత్రి విశాఖపట్నం వచ్చిన నేపథ్యంలో ఆయనను రాడిసన్ బ్లూ హోటల్లో సుభద్ర మర్యాదపూర్వకంగా కలిసి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో ఆయన వెంటనే స్పందించి రూ. 60 లక్షల నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి సుభద్ర ధన్యవాదాలు తెలిపారు. అవకాశం ఉంటే తమ గిరిజన ప్రాంతంలో పర్యటించాలని మంత్రిని చైర్‌పర్సన్ కోరారు.

22న సెయింట్ జోసెఫ్‌లో జాతీయ సదస్సు


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ షైజీ, నిర్వాహకులు

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల బోటనీ విభాగం, ఐక్యూఏసీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ తెలిపారు. ఈ మేరకు కళాశాల సెమినార్ హాల్లో మంగళవారం ఆమె బ్రోచర్ ఆవిష్కరించారు. బయొలాజికల్ సైన్సెస్‌లో ఆవిష్కరణలు-అభివృద్ధి సాంకేతికతలు అనే అంశంపై సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఔత్సాహికులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.మాణిక్యకుమారి కోరారు. కార్యక్రమంలో డాక్టర్ పి.కె. జయలక్ష్మి, డాక్టర్ పద్మసుందరి, సిస్టర్ హేమ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ హరిణి, డాక్టర్ వీరబ్రహ్మం, డాక్టర్ మేరీ అనుపమ, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సుధ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అధినేతకు ఆత్మీయ స్వాగతం


ఆడుదాం ఆంధ్రా ముగింపు వేడుకలకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఎయిర్‌పోర్ట్‌లో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు

రేపు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్

విశాఖ విద్య : జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఈ నెల 15న నిర్వహించనున్నట్లు జిల్లా సైన్స్ అధికారి కె. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గాజువాక కణితి రోడ్‌లోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వేదికగా నిర్వహిస్తున్న ప్రదర్శనకు జిల్లాలో 65 ప్రాజెక్టులు ఎంపికైనట్టు పేర్కొన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన ప్రాజెక్టులతో విద్యార్థులు, సైన్సు ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయిలో ఉత్తమంగా నిలిచిన ఏడు ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

జేఈఈ మెయిన్స్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులతో శ్రీచైతన్య ఐఐటీ అకాడమీ నిర్వాహకులు

విశాఖ విద్య: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యా సంస్థల విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో పర్సంటైల్ పరంగా శ్రీ చైతన్య ఐఐటీ అకాడమీ ఉత్తరాంధ్ర విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించినట్లు ఎగ్జిక్యూటివ్ ఏజీఎం కేవీ రమణ వెల్లడించారు. డి.శ్రీనిధి (99.990), కె. సాయి రాకేష్ (99.977), సీహెచ్ తేజస్విని మనోజ్ఞ (99.974), ఎ. రామలింగం నాయుడు (99.967), ఎ.సాత్విక్ (99.959), ఇ. సృజన (99.952), బి. తన్మయ్ (99.950) అత్యుత్తమ పర్సంటైల్‌తో సత్తా చాటుకున్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థులను మంగళవారం విద్యా సంస్థల ప్రధాన బ్రాంచిలో అభినందించారు. ఇదే రీతిన రానున్న పరీక్షల్లోనూ మంచి మార్కులతో జాతీయ స్థాయి ర్యాంకులను కైవసం చేసుకోవాలని సూచించారు. ఐఐటీ, జేఈఈ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు సాధించేలా తమ విద్యా సంస్థల విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నామన్నారు. విద్యార్థులకు తోడ్పాటు అందించిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీన్స్ ఎస్. రఘుకుమార్, కె.బంగారుబాబు, జె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'నిబంధనలకు విరుద్ధంగా క్లబ్ నిర్వహణ'


మాట్లాడుతున్న క్లబ్ మాజీ సభ్యుడు శివాజీ

సీతమ్మధార : మహారాణిపేటలో గల ఐబీపీ సెంచరీ క్లబ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని క్లబ్ మాజీ సభ్యుడు కె.శివాజీ అన్నారు. మంగళవారం డైమండ్‌పార్కు దరి ఒక హోటల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా డిఫెన్స్ మద్యం విక్రయిస్తున్నారని, గ్రౌండ్‌లో పార్కింగ్ వద్దంటే సస్పెండ్ చేశారని అన్నారు. క్లబ్ సభ్యుడు ఒకరు సీతమ్మధారలో అక్రమంగా డిఫెన్స్ మద్యం నిల్వ చేసి పోలీసులకు పట్టుబడ్డారని తెలిపారు. ఉద్యోగులకు కార్మిక శాఖ నిబంధనల ప్రకారం వేతనాలు ఇవ్వడం లేదన్నారు. బార్, పేకాట కారణంగా సభ్యులు కుటుంబ సమేతంగా వెళ్లలేని దుస్థితిపై పలుమార్లు స్పందనలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పి.వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు విశేష స్పందన


పరదేశమ్మ గుడి ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

సీతమ్మధార : దొండపర్తి పరదేశమ్మ గుడి వద్ద మంగళవారం 27,41,42 వార్డులకు సంబంధించి నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు లేని నియోజకవర్గంగా దక్షిణాన్ని తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. వాలంటీర్ వ్యవస్థ లబ్ధిదారుల ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందిస్తుందన్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చే వినతులకు సంబంధించి సంబంధిత అధికారులతో మాట్లాడి పేదలకు పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పత్రుల్లో ఉచితంగా చికిత్స పొందినప్పటికీ మందుల ఖర్చులు కూడా లేని స్థితిలో ఉన్న రోగుల ఇళ్లకు వెళ్లి రూ.5 వేలు చొప్పున అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాల సాధనకు నిరంతరం ప్రజాసేవలో ఉంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా 'జగనన్న సురక్ష శిబిరాలు'


కిట్లు అందజేస్తున్న డాక్టర్ జగదీశ్వరరావు

మహారాణిపేట: రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. మంగళవారం భీమిలి మండలం పొట్నూరు, పద్మనాభం మండలం రేవిడి, ఆనందపురం మండలం గంభీరం గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాలను డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ శిబిరాల్లో మొత్తం 1,515 మంది రోగులు పేర్లు నమోదు చేసుకోగా.. ఉచిత వైద్య సేవలు అందించారు. అవసరమైన మందులు అందజేశారు. పలువురికి నేత్ర పరీక్షలు చేశారు. ఆరుగురిని మెరుగైన వైద్యం కోసం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ ఆస్పత్రులకు రిఫరల్ చేశారు. ఈ సందర్భంగా రోగులకు డీఎంహెచ్‌వో కిట్స్ పంపిణీ చేశారు.

ఎన్నికలకు ముందస్తు పోలీస్ చర్యలు చేపట్టాలి


పార్వతీపురం మన్యం, ఏఎస్ఆర్, అనకాపల్లి జిల్లాల అదనపు ఎస్పీలు, ఏఎస్పీలతో మాట్లాడుతున్న రేంజ్ డీఐజీ విశాల్ గున్నీ

ఆరిలోవ : సాధారణ ఎన్నికలు జరగనున్న సందర్భంగా విశాఖ రేంజ్‌లో ముందస్తు పోలీస్ చర్యలు చేపట్టాలని విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్నీ పోలీస్ అధికారులకు సూచించారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల అదనపు ఎస్పీలు, ఏఎస్పీలు మంగళవారం నగరంలో విశాలాక్షినగర్ కైలాసగిరి ఏఆర్ కార్యాలయంలో డీఐజీని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విశాల్ గున్నీ అధికారులతో మాట్లాడుతూ శాంతి భద్రతలు, కమ్యూనిటీ పోలీసింగ్‌పై చర్చించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు ముందస్తు చర్యల్లో భాగంగా చెక్‌పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు చేయాలని ఆయన అదనపు ఎస్పీలను ఆదేశించారు. సమస్యాత్మకమైన ప్రాంతాలను గుర్తించి వాటిలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కృషి చేయాలన్నారు. అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. డీఐజీని కలసిన వారిలో చింతూరు సబ్ డివిజన్ అదనపు ఎస్పీ రాహుల్ మీనా, అనకాపల్లి అదనపు ఎస్పీ పి.సత్యనారాయణ, శ్రీకాకుళం అదనపు ఎస్పీ ప్రేమ్‌కాజల్, రంపచోడవరం, పాడేరు, పార్వతీపురం మన్యం జిల్లాల ఏఎస్పీలు కె.ధీరజ్, జగదీష్ అడహళ్లి, సునీల్ షరోన్ పాల్గొన్నారు.

వెల్లువెత్తిన అభినందనలు


చలసానికి అభినందనలు తెలుపుతున్న ప్రముఖులు

డాబాగార్డెన్స్ : అర్బన్ బ్యాంకులు, క్రెడిట్ సొసైటీల జాతీయ సమాఖ్య (నాఫ్‌కాబ్) డైరెక్టర్‌గా ఎన్నికైన ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావుకు అభినందనలు వెల్లువెత్తాయి. న్యూఢిల్లీలోని నేషనల్ కో ఆపరేటివ్ యూనియన్ ఆడిటోరియంలో జరిగిన ఎన్నికల్లో 222 ఓట్లకుగాను 211 ఓట్లతో గెలుపొందిన విషయం తెలిసిందే. రాఘవేంద్రరావు ఐదేళ్లు డైరెక్టర్‌గా కొనసాగనున్నారు. ఆయన ఎన్నిక పట్ల విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు మార్గదర్శకుడు మానం ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ ఎంపీ చిట్టూరి రవీంద్ర, బ్యాంక్ డైరెక్టర్, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, తెలుగు రాష్ట్రాల్లోని అర్బన్ బ్యాంకుల చైర్మన్లు, సీఈవోలు, ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు సీనియర్ వైస్ చైర్మన్ గుడివాడ భాస్కరరావు, ఇతర డైరెక్టర్లు, సీఈవో నరసింహమూర్తి అభినందనలు తెలిపారు.

'ఇన్‌స్పైర్ మనక్'లో 200 ప్రాజెక్టుల ఎంపిక

విశాఖ విద్య : ఇన్‌స్పైర్ మనక్ పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కేంద్ర ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో 200 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఒక్కో విద్యార్థి రూ.10 వేలు ప్రోత్సాహకం అందుకోనున్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను జిల్లాల వారీగా సిద్ధం చేసి, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నగదు ప్రోత్సాహకం అందించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సామాజిక అంశాలే ప్రధానం

మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతీ ఏటా పాఠశాల స్థాయిలో «ఇన్‌స్పైర్ మనాక్» పేరిట విద్యార్థుల్లో సృజనాత్మకతపై పోటీలను నిర్వహిస్తోంది. సామాజిక అంశాలు, సమాజాభివృద్ధికి దోహదపడే వినూత్నమైన ఆలోచనలకు రూపం ఇచ్చేలా ఎలాంటి ప్రాజెక్టులను తయారు చేస్తామనే అంశంపై విద్యార్థులు తమ ఐడియాను నమోదు చేయాల్సి ఉంటుంది. ఇలా ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి 2023-24 విద్యా సంవత్సరానికి 2,680 మంది పేర్లు నమోదు చేసుకోగా, ఇందులో 200 మంది ఎంపికయ్యారు. విద్యార్థులు తమకు అందిన రూ.10 వేల నగదు ప్రోత్సాహకాన్ని వినియోగించుకుని, ప్రాజెక్టుకు అవసరమయ్యే సామగ్రిని సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కె.ప్రసాద్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థుల పేర్లతో బ్యాంక్ అకౌంట్ తెరవాలని సూచించారు. దీనిపై ఆయా పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలన్నారు.

నీలమాంబ పరసకు ఎమ్మెల్యే వాసుపల్లి ఆర్థిక సాయం


నీలమాంబ పరస మహోత్సవంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

డాబాగార్డెన్స్ : జీవీఎంసీ 36వ వార్డు రంగిరీజువీధిలో కొలువైన నీలమాంబ 42వ పరస మహోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మంగళవారం అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. తొలేళ్లు, పండగ (పరస) కార్యక్రమానికి సంబంధించి రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. గత 42 ఏళ్లుగా నిర్విరామంగా పరస మహోత్సవం నిర్వహిస్తున్న కమిటీ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు

మహారాణిపేట : ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని, ప్రజల్లో భాగస్వాములుగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను ఆదుకోవాలని జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షుడు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్యకార్యాచరణ వేదిక జిల్లా చైర్మన్ కె.ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆర్. రవిశంకర్ కోరారు. మంగళవారం కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఎన్జీవో హోమ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈశ్వరరావు మాట్లాడారు. తమ సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో దశల వారీగా ఆందోళన చేయాలని రాష్ట్ర కమిటీలు నిర్ణయించాయన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవిశంకర్, ఎంవీఆర్ మూర్తి, ఎస్.సత్తిబాబు, అప్పలరాజు, టి.గోపాలకృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్‌లో లేపాక్షి ఎంపోరియం ప్రారంభం


షోరూంను తిలకిస్తున్న ఏపీహెచ్‌డీసీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

డాబాగార్డెన్స్ : రాంనగర్‌లో లేపాక్షి ఎంపోరియం రెండో షోరూం, ఆప్కో మంగళవారం ప్రారంభమైంది. ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అఖిల భారత వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగించల చంద్రమౌళి కొత్త స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్ సహకారంతో విశాఖపట్నంలో లేపాక్షి రెండో షోరూం ప్రారంభించామన్నారు. ఎంపోరియం ఏర్పాటుకు కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున కృషి చేశారన్నారు. విశాఖ వాసులు ప్రోత్సహించాలన్నారు. త్వరలోనే వైఎస్సార్ జిల్లా గండికోటలో నూతన లేపాక్షి ఎంపోరియం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతీ జిల్లా ప్రధాన కేంద్రంలో వైఎస్సార్ చేతివృత్తుల బజార్ల ఏర్పాటుకు సంబంధించిన ఫైల్ ముఖ్యమంత్రికి పంపినట్లు తెలిపారు. లేపాక్షి మేనేజర్ కార్తీక్, ఆప్కో సిబ్బంది పాల్గొన్నారు.

కింగ్ ఎడ్వర్డ్ VII కారోనేషన్ మెమోరియల్ కురుపాం మార్కెట్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవదాయ ధర్మదాయ శాఖ, I-టౌన్, విశాఖపట్నం

ఆర్.సి.నెం. 13/DEE/VSP/2024, తేది: 05-02-2024

టెండరు ప్రకటన

ఈ దిగువ పేర్కొనబడిన పనిచేయుటకు అర్హత, అనుభవము కలిగిన దేవదాయ ధర్మదాయ శాఖ మరియు ఇతర శాఖలలో రిజిస్ట్రేషన్ కలిగిన సివిల్ కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్ర. సం.	పని వివరము	అంచనా మొత్తం రూ॥లలో	టెండరు ధరావత్తుతో చెల్లించవలసిన ప్రథమ ధరావత్తు (1%) రూ॥లలో	టెండరు షెడ్యూలు ఖరీదు రూ॥లలో (డి.డి.)	కాంట్రాక్టర్లు క్లాసు	పని పూర్తి చేయు కాలం
1.	కురుపాం మార్కెట్ నందు హెవీ గేజు కలిగిన 5 ఐరన్ గేట్లు ఏర్పాటు చేయుట	రూ. 4,02,801/-	రూ. 4,030/-	రూ. 1,000/-	Class-V	30 రోజులు

1) సదరు పనికి సంబంధించిన లైసెన్స్ హక్కునకు విశాఖపట్నం, I-టౌన్, కురుపాం మార్కెట్ కార్యాలయము నందు దేవదాయ ధర్మదాయ అధికారుల సమక్షంలో తేది. 28-02-2024న ఉదయం 11-00 గం॥లకు సీల్డు టెండర్లు తెరువబడును.
2) టెండరు వేయువారు ప్రథమ ధరావత్తు రూ. 4,030/-లు కార్యనిర్వహణాధికారి, కింగ్ ఎడ్వర్డ్ VII కారోనేషన్ మెమోరియల్ (కురుపాం) మార్కెట్, విశాఖపట్నం వారి పేరున ఏదైనా నేషనలైజ్డ్ బ్యాంక్ పేరుమీదుగా డిమాండ్ డ్రాఫ్ట్ (డి.డి.) తీసి టెండరు ఫారంతో పాటు తేది 28-02-2024న ఉ॥ 10 గం॥లలోపు దాఖలు చేయవలెను.
3) టెండరు షెడ్యూలు జారీచేయబడు కాలం తేది 16-02-2024 ఉ॥ 10 గం॥ల నుండి తేది 26-02-2024 సా॥ 5-00 గం॥ల వరకు.
4) మిగిలిన టెండర్ షరతులు కురుపాం మార్కెట్, I-టౌన్, విశాఖపట్నం నందు ఉదయం 10-00 గం॥ల నుండి సాయంత్రం 5-00 గం॥ల వరకు సంప్రదించి తెలుసుకొనవలెను.

కార్యనిర్వహణాధికారి
కింగ్ ఎడ్వర్డ్ VII కారోనేషన్ మెమోరియల్ (కురుపాం) మార్కెట్, మెయిన్ రోడ్, విశాఖపట్నం. ఫోన్: 9492344094

తేది: 14-02-2024
విశాఖపట్నం